## నాయకుల్ని కలిసిన ఆనం రామనారాయణరెడ్డి



**సంగం మార్చి 14 ప్రభాతవార్త :** సంగం మండలం మక్తాపురం గ్రామంలో పలువురు నాయకుల్ని మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలిశారు. మకాపురం గ్రామంలో చెన్నూరు మోహన్‌రెడ్డి, బొజ్జ కుష్వంత్‌రెడ్డి, అల్లూరు వెంకటరమణారెడ్డి, జక్కా సుబ్బారెడ్డి, బాపన రఘురామయ్య ను కలిశా రు. అనంతరం దువ్వూరు గ్రామంలో మైనార్టీ నాయ కులు మొగల్‌సయ్యద్‌భాషా పలువురు మైనార్టీలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని గెలిపించాలని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. అలాగే ఆత్మకూరు నియోజకర్గం నుండి తనను ఆశీర్వదించాలని ఆయన నాయకుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటు వెంకటరమణారెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, మెట్టుకూరు వాసుదే వరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలు సిఆర్‌ఎంకోర్సుకు ఉచిత శిక్షణ



**బుచ్చి మార్చి 14 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీసిద్ధార్ధ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆద్వర్యంలో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతి, యువకులకు కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్మెంట్ (సిఆర్‌ఎం)నాన్‌వాయిస్ కోర్స్ నందు ఉచితంగా మూడు నెలలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కరస్పాండెంట్ విద్యాసాగర్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశమని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు శిక్షణ పొందుటకు కళాశాలకు వచ్చి వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9491284199 నెంబర్‌కు పోన్ చేయాలని ఆయన కోరారు.

## పామంజి వినోద్‌కు నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త :** బోగోలు మండలం చెన్నారాయునిపాళెం పంచాయతీకి చెందిన పామంజి వినోద్ ఉత్తరక్రియలలో కావలి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థాని క నేతలు పాల్గొన్నారు.

## చౌదరిపాళెంలో పలువురిని పరామర్శించిన విష్ణు



**కావలి రూరల్, మార్చి 13 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం చౌదరిపాళెం గ్రామా నికి చెందిన ఆలూరి శ్రీధర్ ఇటీవల మృతి చెందారు. ఆయన ఉత్తరక్రియలకు బుధవా రం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా వుంటానని భరోసా కల్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సుబ్బారావు తల్లి మాణిక్యమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అభిమానులు, సాయికుమార్ పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి - ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి



**ఉలవపాడు, మార్చి 13, ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేశారని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ చేయూత నాల్గో విడత కార్యక్రమం ఉలవపాడు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 45 నుండి 65 ఏళ్ల వయస్సు గల మహిళలకు సరైన ఆర్థిక చేయూతనిచ్చి, వారి కుటుంబం ద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతాయని గట్టిగా నమ్మి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలోని అక్కచెల్లెమ్మల కోసం వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రవేశపెట్టి ఏటా రూ.18,750లు ఆర్థిక సాయాన్ని జగనన్న అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని మహిళలను తన సొంత అక్క చెల్లెమ్మలుగా భావించి అందరిలో వారి గౌరవాన్ని పెంచేలా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారికి తోడుగా ఉండేందుకు వారికి ఆర్థికంగా సాయం చేస్తున్నారని అన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేసి జగనన్న చేయూత, జగనన్న చేదోడు ఇలాంటి పథకాలతో మహిళలకు డబ్బుని అందించి ఆ డబ్బుతో వారి కాళ్లపై వాళ్లు నిలబడేందుకు సాయం చేస్తున్న జగనన్న తన అక్కచెల్లెమ్మల జీవితాలలో వెలుగులు నింపుతూ మహిళా సాధికారితే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని, అక్కా చెల్లెమ్మలు వివిధ జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని తమ కాళ్లపై తాము నిలబడ్డారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి 3859 మంది అక్కా చెల్లెమ్మలకు రూ.7.23 కోట్ల చెక్కును అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రారెడ్డి, ఈవోఆర్‌డీ చెంచమ్మ, జడ్పీటీసీ చేవూరి అరుణ, ఎంపీపీ వాయుల మస్తానమ్మ, మండల సమాఖ్య కోశాధికారి లక్ష్మీ తేజ, స్థానిక సర్పంచ్ మానికల నాగలక్ష్మీ, కోఆప్షన్ నెంబరు ఖాదర్ భాషా, చాగల్లు సర్పంచ్ లతా చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, రామాల సింగారెడ్డి, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, మహంకాళి భీమయ్య, వెలుగు సిబ్బంది, ఏపీఎం బి.నవీన్, సీసీలు మురళి, మణి, వెంకటేశ్వర్లు, అనురాధ, వెంకటేశ్వర్లు, వీవోఏలు, పొదుపు మహిళా సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు జూనియర్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ హాల్ నిర్మించడం ఇదే ప్రధమం- మానుగుంట



**ఉలవపాడు, మార్చి 13, ప్రభాతవార్త :** ఉలవపాడు ప్రభుత్వ కళాశాలలో కెరీర్ గైడెన్స్ హాల్ నిర్మించడం ఇదే ప్రధమం కావడం గమనార్హం అని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. మహీధర్‌రెడ్డి సహకారంతో జీవీఎస్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా ఇండోసోల్ కంపెనీ ఎండీ క్రాంతి కుమార్ రూ.30లక్షలతో నిర్మిస్తున్న విద్యార్థుల కెరీర్ గైడెన్స్ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుధవారం పర్యవేక్షించారు. అదే విధంగా గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే సహకారంతో కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందిస్తున్న అలగయపాలెం ఆక్వా హ్యాచెరీ యాజమాన్యాలు ఏవీఎస్ రాజు(మంజునాథ హ్యాచెరీ), సుబ్బుజీ(సంధ్య హ్యాచెరీ) వారు కూడా కళాశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఎమ్మెల్యే, హ్యాచెరీ యాజమాన్యాలు చేస్తున్న సహాయానికి భాగా చదివి మంచి మార్కులతో పాసై కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి, హ్యాచెరీ యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదరణ కేంద్రానికి నిత్యావసర వస్తువులు వితరణ




**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి నాగులవరంకు చెందిన కాండ్ర సతీష్‌నాయుడు 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు. దాతకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సరస్వతి పూజ



**వరికుంటపాడు ,మార్చి 13, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిం చేలా దీవించూ తల్లి అంటూ చదువుల తల్లికి మొక్కులు చెల్లించుకుంటూ వరికుంటపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు సరస్వతి పూజ ను ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతిదేవి పటం వద్ద వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు చేశారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా అమ్మవారి కృపా కటాక్షాలు విద్యార్థులపై ఉండాలనే సంకల్పంతో పదవ తరగతి విద్యార్థులు టెంకాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు వేణుగోపాల్, మౌలాలి, చంద్రమౌళి, సంయుక్త, సుజాత, శ్రీనివాసులు, పి. ఉప్పు కొండయ్య, డి. వెంకటేశ్వర్లు ,ఎ. రంగయ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



**వరికుంటపాడు, మార్చి 13, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలనీ జనసైనికులు ఆకాక్షించారు. బుధవారం వరికుం టపాడు ఉన్నత పాఠశాల్లో జరిగిన సరస్వతి పూజ కార్యాక్రమములో జనసేన ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని జనసైనికులు అందజేశారు. జనసేన మండల అధ్యక్షుడు రసూల్ పఠాన్ సూచన మేరకు ప్యాడ్స్, పెన్నులు ఇతర వస్తువులను అందజేశారు. త్వరలో జరగ నున్న పరీక్షల్లో సరస్వతి దేవి ఆశీస్సులతో బాగా రాసి మంచి ఫలితాలు విద్యార్థులు సాధించాలనీ కోరారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు గోసు కొండయ్య, నిఖిల్, మాధవ్ ,మధుకృష్ణ, నవీన్, తేజ, ముకేష్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసిన సనాతన ఫౌండేషన్



**కావలి రూరల్, మార్చి 13 ప్రభాతవార్త :** సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం గౌరవరం జెడ్పీ హైస్కూ లులో బుధవారం 10వ తరగతి, 9వ తరగతి చదువుతున్న బాల బాలికలకు ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి నారాయణరావు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నతస్థితికి రావాలని కోరారు. మీ గ్రామానికి, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు ఒక ప్రోత్సాహంగా ప్రతి సంవత్సరం పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ చిగురుపాటి లక్ష్మీనారాయణ మిత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సనాతన ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరు నారాయణరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయరహిత సమాజానికి కృషి



**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** క్షయ(టీబీ) రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసుంధరాదేవి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలిలు పేర్కొన్నారు. బుధవారం దర్గామిట్టలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో టీబీ ముక్త పంచాయతీ, అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ అనే కార్యక్రమంపై డాక్టర్లతో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్రమేపీ టీబీ కేసులు పెరుగుతున్నాయన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం టీబీని నివారించేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అపర్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రేవతి, వివిధ వైద్య విభాగాల హెచ్‌ఓడీలు, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## సెమీ కండక్టర్ ఇండస్ట్రీపై అవగాహన



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఈసీఈ విభాగంలోని విద్యార్థులకు రీసెంట్ ట్రెండ్స్ ఇన్ సెమీ కండక్టర్ చిప్ డిజైన్ అండ్ ఇట్స్ అప్లికేషన్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న సాంకేతిక అంశాలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఇటువంటి సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో సెమీ కండక్టర్ ఇండ్రస్ట్రీ యొక్క ఆవశ్యకతను మరియు ఉద్యోగ అవకాశాలను రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన ఎన్. సురేష్ విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సహకారంతో మార్చి 13వ తేదిన భారతదేశంలో మొట్టమొదటి సెమీ కండక్టర్ తయారీ సంస్థ పౌండేషన్ కార్యక్రమాన్ని దృశ్య శ్రవనంపై విద్యార్థులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ యు. పెంచలయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

## నరసింహులురెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి పిలుపునిచ్చారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో 2023 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో కోవూరు నియోజకవర్గ స్థాయిలో టాప్ ర్యాంకర్‌గా వచ్చిన నలుగురు విద్యార్థులకు 40 వేలు రూపాయలు ప్రోత్సాహక నగదు మహుమతిగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తన సొంత నిధులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని అలవర్చుంచేందుకు నరసింహులురెడ్డి గత సంవత్సరాలుగా నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం ఇతరుకు సూర్తిదాయకమన్నారు. విద్యార్థులు కూడా చిన్నతనం నుంచే ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. గత 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాల కోవూరు నియోజకవర్గ స్థాయిలో అత్యధిక ర్యాంకులు సాధించడం అభినందనీయమని, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం మన రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడమే కాకుండా జగనన్న విద్యాకానుక ద్వారా నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, బ్యాగ్, షూలు కూడా విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు బలవర్థకమైన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సహకార సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, విద్యార్థినులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## గర్భిణీలకు అంగన్‌వాడీ కేంద్రాలలో మంచి పౌష్టికాహారం



**రాపూరు, మార్చి13ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు మంచి పౌష్టికాహారం అందిస్తున్న ఐసిడిఎస్ గోనుపల్లి సెక్టార్‌సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ తెలిపారు. బుదవారం రాపూరు మండలంలోని గోనుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓసునంద ఆదేశాల మేరకు పోషణ ఫక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కార్యక్రమానికివిచ్చేసిన గర్భవతులకు, బాలింతలకు, చిన్నారుల తల్లి తండ్రులకు పౌష్టికాహార అవస్యకతను వివరించారు. అనంతరంపలు రకాలైన పోషక విలువలు కలిగిన ఆహార పదర్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రంకార్యకర్త, సహాయకురాలు, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గోన్నారు.

## ఏయంసీ మాజీ చైర్మన్‌కు టిడిపి మండల కన్వీనర్ పరమార్శ



**గోనుపల్లి(రాపూరు), మార్చి13ప్రభాతవార్త:** రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కండే రమణయ్యను బుదవారం రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వ రెడ్డి పరమార్శి ంచారు. గోనుపల్లిలోని రమణయ్య నివాసానికివెల్లిన వెంకటేశ్వర రెడ్డి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని వాకాబు చేశారు. ఈ యన వెంట టిడిపి రాష్ట ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటటరి పచ్చిగళ్ల రత్నయ్య తదితరులున్నారు.

## మంచి పౌష్టికాహారం ద్వారా..మంచి ఆరోగ్యం



**రాపూరు, మార్చి13ప్రభాతవార్త :** మంచి పౌష్టికాహాం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని ఆరోగ్య కార్యకర్త హరిత తెలిపారు. బుదవారం రాపూరులోని బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ సునంద ఆదేశాల మేరకు పోషన ఫక్వాడాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి పోషక విలువలు కలిగినఆహరాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా వుండవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగాపలు రకాలైన ఆహర పధార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పోదుపు విఓఎ బత్తిన వరలక్ష్మీ, బిసికాలనీ, పడమరవీది ,మసీదుపేట అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్‌కె మెహతాజ్, బి. రమా దేవి, ప్రమీలా, అంగన్‌వాడీ సహయకు రాలు, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గోన్నారు.

## ఇందిరా కాలనీలో భూ ఆక్రమణలు అరికట్టండి



**రాపూరు, మార్చి13ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిదిలోని మద్దెలమడుగు వద్ద వున్న ఇందిరాకాలనీలో జరుగుతున్నభూ ఆక్రమణలను అరికట్టాలని జనసేన వీర మహిళ కొండాపురం కస్తూరి బుదవారం రాపూరు తహశిల్దార్‌కు, యంపీడీఓ కార్యలయంలో ఎఓకి వినతి పత్రం సమర్పించారు. ఎన్నో సంవత్సరాలుగా పాఠశాలగా కాలనీ వాసులు ఉపయోగిస్తున్నభవనం స్లాబ్‌ను కోంత మంది పగుల కోట్టి సిమెంట్ రాళ్లతో ఇళ్ళు కటేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికైనాఅధికారులు స్పందించి ఎంతో విలువలైన ఈ స్థలాన్ని కాపాడేందకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో కోరారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతీ వేడుకలు



**రాపూరు, మార్చి13ప్రభాతవార్త :** కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను బుదవారం రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యలయంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు, అధికారులు నివాళు లర్పించారు. అనంతరం పలువురు కవయిత్రిగా మొల్ల రచించిన మొల్ల రామాయణం, వంటి అనేక ప్రచురణలు సాహితీ అభిమానులఅభిమానాన్ని చూరగోన్నాయన్నారు. ఈ జయంతి వేడుకలలో వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచలరెడ్డి, వైసిపినాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, సిద్దవరం సర్పంచ్ కుంచం పెంచలయ్య, సిద్దవరం మాజీ సర్పంచ్ కయ్యూరుమురళీమోహన్ రెడ్డి, మాజీ యంపీపీ ఐ. సూర్య ప్రకాష్ యాదవ్, యంపీడీఓ కార్యలయం పర్యవేక్షకుడు శివ బాస్కర రావు, సీనియర్ సహాయకుడు పిల్లకదుపు చంద్ర శేఖర్, జూనియర్ సహాయకురాలు ఉదయిని, కార్యలయం సిబ్బంది కరుణాకర్, సుమన్ రాధాకృష్ణ, హాబీబుల్లా తదితరులున్నారు.

## ఆరోగ్యానికి పోషక విలువలు కలిగిన ఆహారం అవసరం



**ఆదూరుపల్లి(రాపూరు), మార్చి13ప్రభాతవార్త :** మంచి ఆరోగ్యానికి మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తిసుకోవడం అవసరమని వేపినాపి సెక్టార్‌ఐసిడిఎస్ సూపర్ వైజర్ పి. సౌజన్య తెలిపారు. బుదవారం పోషణ ఫక్వాడా కార్యక్రమంలో భాగంగా రాపూరు మండలంలోని ఆధూరుపల్లి అంగన్ వాడీ 1 కేంద్రంలో పోషణ ఫక్వాడా వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పోషక విలువలు కలిగిన ఆహారం, వాటి ప్రాముఖ్యతను చిన్నారుల తల్లులకు, గర్భవతు లకు, బాలింతకు తెలియ చెప్పారు. ప్రతి ఒక్కరు అంగన్‌వడీ కేంద్రంలో పంపిణీ చేసే మంచి పోషక విలువలుకలిగిన ఆహరాన్ని తప్పక తీసుకోని మంచి ఆరోగ్య వంతులుగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీకార్యకర్త డి. శ్రీ తేజ, పలువురు గర్భవతులు, బాలింతలు పాల్గోన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి జగనన్న

**ఆత్మకూరు, మార్చి13, ప్రభాతవార్త :** ఆపత్కాలంలో కార్పోరేట్ హాస్పెటల్లో వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా జగనన్న అండగా నిలుస్తున్నారని మానవతాదృక్పథంతో దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందుతుందనిఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మర్రిపాడు, చేజర్ల, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, మర్రిపాడు మండలాల్లో 22మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కావడంతో ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో బాధితులకు వాటిని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని ఆరోగ్యశ్రీద్వారా వైద్యసేవలు అందిస్తూనే ఆరోగ్యశ్రీ వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తూ వారిని ఆదుకుంటున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మంగళవారం 34మంది లబ్ధిదారులకు 34.02లక్షలు అందజేశారు. బుధవారం మరో 22మంది లబ్ధిదారులకు మంజూరైన 31.53 లక్షల విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో లబ్ధిదారులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీని జయప్రదం చేయండి



**మనుబోలు, మార్చి 13, ప్రభాతవార్త :** మండలంలోని చెరుకుమూడి పంచాయతీలో గురువారం సాయంత్రం జరిగే బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీని జయప్రదం చేయాలని తెలుగుదేశం నాయకులు మేడికొండ శ్రీహరి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలుపించుకుని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును, మంత్రిగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఎన్నుకునేందుకు ప్రజలు టీడీపీని ఆశీర్వదించాలని కోరారు. మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## వాలంటీర్లకు వందనం



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ పరిధిలోని గ్రామ, వార్డు వాలంటీర్లకు సత్కారం జరిగింది. వాలంటీర్లను అభినందిస్తూ వారికి ప్రభుత్వం అందజేసిన ప్రోత్సాహ నగదును,మెడల్స్ గ్రామ సర్పంచ్ గండూరు మంజుల అందజేసి వారిని శాలువాలతో సత్కరించారు. ప్రజల సంక్షేమ పథకాలను అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఎస్.కె. మహబూబ్‌బాషాలు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్తబుట్టలు పంపిణీ



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో బుధవారం తడి,పొడి చెత్త బుట్టలను గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ప్రతి ఇంటి సభ్యులకు పంపిణీ చేశారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించేటప్పుడు తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా చేసి అందజేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషాలు పాల్గొన్నారు.

## టిడిపి, మిత్రపక్షాల ఆత్మీయ సమావేశం



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త :** మండల టిడిపి కార్యాలయంలో బుధవారం టిడిపి, జనసేన, బిజెపి మిత్రపక్షాల ఆత్మీయ సమావేశం జరిగింది. మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని చర్చించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జనసేన మండల అధ్యక్షులు తిరుమలశెట్టి వెంకటేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, టిడిపి, బిజెపి నేతలు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవాలు

**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట 3వ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోటేశ్వరి పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, సహాయకురాలు శైలజలు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లకు ఘన నివాళులు



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కవయిత్రి మొల్ల జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ తదితరులు కవయిత్రి యొక్క గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవికుమార్, ఆర్ఐ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు కిరణ్, సుధా, జూనియర్ అసిస్టెంట్ వేమయ్య, సతీష్, తదితరులు ఉన్నారు.

## శివాలయం హుండీ లెక్కింపు



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం దేవాదాయ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాసులు పర్యవేక్షణలో కోవూరు కార్య నిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. మొతనతం ఈ హుండీలో రూ. 83,331లు రావడం జరిగిందని ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు సంపూర్ణమ్మ, ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, హనుమారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బడికి వెళ్లే పిల్లలను పనులకు పంపితే కేసులు తప్పవు



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో చదువు కీలకమని , అటువంటి చదువు పట్ల పిల్లలను బడికి వెళ్లనీయకుండా సాంస్కృతిక కార్యక్రమాలు , ఇతరత్రా పనులకు పంపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి హెచ్చరించారు. కోవూరు మండలం కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ రామచంద్రాపురం కాలనీలో స్థానిక గిరిజన పిల్లలను బడికి పంపకుండా ఇతరత్రా కార్యక్రమాలకు పంపుతున్నారని సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఈ ప్రాంత గిరిజనులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి బుధవారం గ్రామానికి వచ్చి తల్లిదండ్రులతోనూ, విద్యార్థులతోనూ నేరుగా విచారణ చేపట్టారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా వాటి రూపురేఖలు మార్చడమే కాకుండా మంచి పౌష్టికాహారంతో పాటు జగనన్న కానుకలు అందజేస్తుందని అటువంటి పాఠశాలలకు పిల్లలను పంపకుండా పనులకు పంపడం ఎంతవరకు సబబని వారిని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో అల్లూరు ప్రాంతంలో సర్వశిక్ష అభియాన్ ద్వారా నడుస్తున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విద్యాలయంలో నలుగురు బాలికలను ప్రత్యేకంగా తీసుకెళ్లి అక్కడ చేర్పించడం జరిగిందన్నారు. ఇక నుంచి ఎవరైనా పిల్లలు చదువుకుంటామంటే బడికి పంపకుండా నిర్లక్ష్యం చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎస్ సుబ్రహ్మణ్యం, సీఎంవో పెంచలయ్య, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, చెంచులక్ష్మమ్మ, వెల్‌ఫేర్ అసిస్టెంట్ సాకేత్ సీఆర్ఎంటీ శ్రీనివాసులు, మహిళా పోలీస్ మనోరమ, తదితరులు ఉన్నారు.

## దోమల రహిత నగరమే లక్ష్యం

**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్దడమే నారాయణ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. బుధవారం నగరంలోని 15వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు, నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ని నారాయణ గతంలోనే తీసుకురావడం జరిగిందన్నారు. ఆ పనులు 10 శాతం మిగిలి ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ పనులను గాలికి వదిలేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు ఆ పనులన్నింటినీ నారాయణ పూర్తిచేసి నగరాన్ని నంబర్ నగరంగా తీర్చిదిద్దుతాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజను మాజీ కార్పొరేటర్ అంచూరు జానకి, అంచూరు శ్రీనివాసులునాయుడు, జనసేన జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి, ఆకుల హనుమంతురావు. పొత్తూరి శైలజ, కమ్మ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన చేజర్ల



**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ నాయకుడు కటకం చైతన్య తండ్రి కటకం రామమూర్తి ఉత్తరక్రియలు సందర్భంగా, బుధవారం నగరంలోని హరనా థపురంలో ఉన్న వారి నివాసంలో, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాలఋర్పించాడు. వారితోపాటు ఇంటురు విజయ్, ఇందుపూరు మురళీకృష్ణరెడ్డిలు ఉన్నారు.

## అందుబాటులోకి బిఎస్ఎన్ఎల్ 4జీ

**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** భారతీయ సంచార నిగమ్ లిమిటెడ్ 4జీ సేవలు అందుబాటులోకి వచ్చాయని నెల్లూరు జిల్లా బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఎస్ పుగళెంధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 2జీ, 3జీ సిమ్‌లు కలిగి ఉన్న వినియోగదారులందరూ మీకు దగ్గరలో ఉన్న బీఎస్ఎన్ఎల్ సర్వీసు సెంటర్లను, రీటైలర్‌కాని సంప్రదించి 4జీ సేవలను ఉచితంగా పొందవచ్చని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పథంలో పడుగుపాడు సహకార సొసైటీ



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పడుగుపాడు సహకార సొసైటీ వారికి కావాల్సిన రుణాలను సకాలంలో అందించేలా చొరవ తీసుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పడుగుపాడు సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సమావేశ మందిరంలో బుధవారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంకు ద్వారా ఇప్పటి వరకు బంగారు ఆభరణాలపై 7 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతులకు 12 కోట్ల మేర ఎస్టీవో రుణాలు, 3 కోట్ల మేర ఎస్ఏవో రుణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గృహాలపై ఇప్పటివరకు కోటి రూపాయల మేర రుణ సౌకర్యం అందించడం జరిగిందన్నారు. రైతులు కూడా సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లాకర్ సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప్యూటీకరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోనే పైలెట్ ప్రాజెక్టుగా తమ సొసైటీని ఎంపిక చేయడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం సొసైటీ పరిధిలో ఉన్న వంద మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణంలో ఉందన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు రైతుల నుంచి 4 కోట్ల మేర డిపాజిట్లు కూడా సేకరించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ ద్వారా ఆన్‌లైన్ సేవలు కూడ అందించేలా తగు చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీ ప్రాంగణంలో కామన్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ కామన్ సర్వీస్ సెంటర్‌లో విద్యుత్ బిల్లులు, టెలిఫోన్ బిల్లులు ఇతరత్రా సేవలను అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి సూచనల మేరకు రానున్న రోజుల్లో సొసైటీ ద్వారా నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే అందించేలా ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇనమడుగు గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కూడా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఎల్‌సీవో ఎంవీ సుభాషిణి, ఆడిటర్ ఐ. సుబ్బరామిరెడ్డి, సూపర్‌వైజర్ ఎన్. స్వప్న, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## బీద రవిచంద్రని కలిసిన మత్స్యకార నేతలు



**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్‌ని నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఆయన నివాసంలో, మాజీ ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, మత్స్యకార సాధికార కమిటీ కన్వీనర్ పామంజి శేషయ్య నేతృత్వంలో నెల్లూరు పార్లమెంటు పరిధిలోని మత్స్యకారులు మర్యాదపూర్వకంగా ఆయనని కలిశారు. బీదకి శాలువాలు కప్పి, పూల బొక్కేలను అందచేశారు. వారితోపాటు వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఉన్నాడు.

## టిడిపిలో బేతనీయపేట వాసులు చేరిక



**బిట్రగుంట, మార్చి 13 ప్రభాతవార్త :** బోగోలు పంచాయతీలోని బేతనీయపేటకు చెందిన వైసిపి కార్యకర్తలు జి.రాజకుమార్, గోసాల విజయ్‌కుమార్, టి.ప్రదీప్, జి.వెంకటేశ్వర్లు, జి.రజనికుమార్ తదితరులు మాజీ ఎంపిటిసి సభ్యులు చిలకపాటి వెంకటేశ్వర్లు సమక్షంలో టిడిపి కావలి నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరారు.

## పోషకాహారంతో రక్తహీనత దూరం



**వింజమూరు, మార్చి13,ప్రభాతవార్త :** పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చినా న్నరుల్లో రక్తహీనత దూరమవుతుందని సిడిపిఓ పద్మజాకుమారి పేర్కొన్నారు. బుధవారం వింజమూరు ఐసిడిఎస్ కార్యాలయంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార లోపం వలన తలెత్తే సమస్యలను సూపర్‌వైజర్ సుజాత తెలిపారు. ఈసందర్భంగా సిడిపిఓ పద్మజాకుమారి మాట్లాడుతూ చిరుధాన్యాలు , వాటి ప్రాముఖ్యత, లాభాల గురించి స్టాల్స్ ద్వారా తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న వంటకాలను చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు పోషకాహారం సమపాళ్ళలో తీసుకొనకపోతే డెలివరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. చిన్నారులకు బయట దొరికే జంక్ ఫుడ్‌లను తినిపించరాదన్నారు. ఆకుకూరలు, గుడ్లు, పాలు తదితరాలను చిన్నారులకు అందించాలన్నారు. 3నుంచి 5సంవత్సరాలలోపు వయసున్న చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, దీక్ష, విజయలక్ష్మి, సంపదలక్ష్మి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పలు ఉత్తరక్రియలలో పాల్గొని నివాళులర్పించిన కావ్య



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో పలు ఉత్తరక్రియలలో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పాల్గొని బుధవారం నివాళులర్పించారు. కావలి పట్టణ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివ తండ్రి విశ్రాంత ఎంఇవో బిట్రగుంట సుబ్బారావు చిత్రపటానికి పూలు వుంచి కావ్య నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కావలి పట్టణ పాతవూరుకు చెందినమాజీ కౌన్సిలర్ కోనంకి మాలకొండయ్య చిత్రపటానికి పూలమాల వేసి కావ్య నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో కావ్య వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి నేతలు పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కావేటి చినకోటయ్య, ఖమర్‌బాబు, గుంజి ప్రసన్న కుమార్, వేణు, 5వ వార్డు ఇన్‌చార్జ్ చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మనోహర్‌యాదవ్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ



**అనుమసముద్రంపేట, మార్చి13,ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలం గుంపర్లపాడులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య ఆధ్వర్యంలో సరస్వతీదేవి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. పాఠశాలలో 1999లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. గ్రామానికి చెందిన కనకమ్మ, మస్తాన్ 10వ తరగతి విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. సరస్వతీదేవి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం 10వ తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. 10వ తరగతి పరీక్షల్లో బాగా చదివి అత్యధిక మార్కులు సాధించాలని నూరుశాతం ఉత్తీర్ణత పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వర్టు ఢీకొని వ్యక్తి మృతి



**ఆత్మకూరు, మార్చి13, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద బుధవారం ఓ ద్విచక్రవాహనం కల్వర్టును ఢీకొని కిందపడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కలువాయి మండలం తెలుగురాయపురం కు చెందిన బోయిళ్ళ వెంకటేశ్వర్లు (35) ఆత్మకూరు మండలం సాతానుపల్లికి బంధువుల ఇంటికి వస్తుండగా ఆత్మకూరులోని మార్కెట్ యార్డ్ వద్ద కల్వర్టును ఢీకొని కల్వర్టుపై నుంచి బైక్‌తో సహా కిందపడి తీవ్ర గాయాల పాలైనాడు. కదలలేని స్థితి ఉన్న వ్యక్తిని గమనించిన స్థానికులు 108 కి సమాచారం అందించారు. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో క్షతగాత్రుని ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని పరిక్షించిన వైద్యులు వెంకటేశ్వర్లు మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



**అనుమసముద్రంపేట, మార్చి13, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏఎస్‌పేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ కె.వెంకటేశులు ఆధ్వర్యంలో బుధవారం రామాయణం రచించిన మహా కవయిత్రి శ్రీ కుమ్మర మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పరిపాలనాధికారి సి.శ్రీనివాసులు, దూబగుంట ఎంపిటిసి సభ్యులు వీరయ్య, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డీబీసీడబ్ల్యూఓ వెంకటయ్యకు ఘన సన్మానం



**నెల్లూరు టౌన్, మార్చి 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కుమ్మరి, శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంకటయ్యకు ఘన సన్మానం చేశారు. నెల్లూరులోని బీసీ స్టడీ సర్కిల్ నందు బీసీ సంక్షేమ శాఖ, సెట్నెల్ సంయుక్త ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళ కవయిత్రి ఆత్మకూరు మొల్లమాంబ జిల్లా స్థాయి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్యతో పాటు ఐదు మంది విశిష్ట అతిథులకు కూడా సన్మానం చేశారు. వెంకటాచలం మండలం అనికేపల్లి ఎంపీటీసీ రేనంగి సుమతి, 87 సార్లు రక్తదానం చేసి రాష్ట్ర గవర్నర్ చేత అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్న దగ్గుబాటి జీవన్‌కుమార్, ఏపీ జెన్‌కో ఏడీ ఈ దోర్నాధుల సుధీర్‌బాబు, డాక్టర్ స్నేపల్లి శివశంకరయ్యలకు శాలువాలు కప్పి మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, వెంకటేశ్వర్లు, ఆదిశేషయ్య, బీసీ సంక్షేమ శాఖ హెచ్‌డబ్ల్యూఓ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆవుల నరసింహం, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మస్తానయ్య,కందుకూరు, కావలి, నెల్లూరు ఏబీసీడబ్ల్యూ తేజవతి, సుధాకర్, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## రానున్న సీజన్‌లో సూక్ష్మపోషకాలు అందించేలా చర్యలు



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో రానున్న వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు సూక్ష్మపోషకాలు అందించేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతిగనర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో బుధవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌కు సంబంధించి ధాన్యం రేటు బాగా ఉండడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతుల సంక్షేమం కోసమే వైసీపీ ప్రభుత్వం అనేక వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రానున్న సీజన్‌లో మేలు రకమైన వరి విత్తనాలను తెప్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత పలు విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సుధీర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మెహర్నిసా, చైతన్య, రైతులు ఉన్నారు.

## శ్రీరుక్మిణి,సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి పునః ప్రతిష్ఠా కార్యక్రమం



**బుచ్చి మార్చి 13 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో వెలసియున్న శ్రీ రుక్మిణి,సత్యభామ సమేత వేణు గోపాల స్వామి వారి సన్నిధిలో ఈనె 14, 15,16 తేదిలలో పునః ప్రతిష్ఠా కార్యక్రమం జరగనున్నట్లు ఆలయ చైర్మన్ పెనాక ప్రభాకర్‌రెడ్డి, ప్రధానర్చాకులు మేళ్ల చెరువు ఆంజ నేయశర్మ తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి కృఫకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించినఆర్ఐవో డాక్టర్ ఎ.శ్రీనివాసులు



**కావలి రూరల్, మార్చి 13 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్న ఆరు పరీక్షా కేంద్రాలను బుధవారం ఆర్ఐవో డాక్టర్ ఎ.శ్రీనివాసులు, డివిఇవో కె.మధుబాబులు పరిశీలించారు. కావలి జవహర్ భారతి జూనియర్ కళాశాల, నలంద జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాల, వశిష్ట జూనియర్ కళాశాలలను వారు తనిఖీ చేశారు. పరీక్షా సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద పరీక్షా సిబ్బందితో వారు మాట్లాడారు.

## అంకమ్మమాను వద్ద ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు,మార్చి12,ప్రభాతవార్త :** రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్‌గా ఆత్మకూరు పట్టణానికి చెందిన డాక్టర్ అల్లారెడ్డి ఉదయ్ భాస్కర్‌రెడ్డి మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం పట్టణంలోని వారి నివాసం వద్ద గల అంకమ్మమాను వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి వద్ద బాధ్యతలు స్వీకరించిన ఉదయ్‌భాస్కర్‌రెడ్డి అనంతరం విజయవాడలో ఆత్మకూరు ఎమె ్మల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ని కలిశారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలో అల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి అంకమ్మమాను వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## నేను చదువుకోలేదు.. అందుకే నాకు చదువు విలు తెలుసు



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో 2023 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో కోవూరు నియోజకవర్గ స్థాయిలో టాప్ ర్యాంకర్‌గా వచ్చిన నలుగురు విద్యార్థులకు 40 వేలు రూపాయలు ప్రోత్సాహక నగదు మహుమతిగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తన సొంత నిధులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుత ాతాను పెద్దగా చదువుకోలేదని, చదువు విలువ తెలుసు కాబట్టే విద్యార్థుల్లో పోటీతత్వాన్ని కలిగించేందుకు ఈ నగదు పారితోషకాలను గత సంవత్సరాలుగా క్రమం తప్పకుండా అందజేస్తున్నానని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తెలిపారు. ప్రతి విద్యా ర్థి పోటీతత్వాన్ని అలవరుచుకోవడమే కాకుండా ఏకాగ్రతతో సాధించాలనే పట్టుదల ఉంటే ఫలితాలు మీ వెంటనే ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తాను ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నానన్నారు. రానున్న 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధిస్తే తన సొంత నిధుల నుంచి రూ. 50 వేలు, జిల్లా స్థాయి ర్యాంకు సాధిస్తే రూ. 25 వేలు, నియోజకవర్గ స్థాయి ర్యాంకు సాధిస్తే రూ. 25 వేలు అందజేస్తానని విద్యార్థినుల కరతాలధ్వనుల మధ్య ప్రకటించారు. అనంతరం గత సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులు ఎస్‌కే మొబీనా సుల్తాన్ 586, ఎం. లలితా శివజ్యోతి 577, జె. అమూల్య 574, ఎం. భాగ్యశ్రీ 571 వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నరసింహులురెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సహకార సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, విద్యార్థినులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## మొల్లమాంబ తొలి మహిళ కవయిత్రి కావడం దేశానికే గర్వకారణం



**నెల్లూరు టౌన్, మార్చి 13, ప్రభాతవార్త :** మొల్లమాంబ తొలి తెలుగు మహిళ కవయిత్రి కావడం తెలుగు రాష్ట్రాల ప్రజలకే కాక దేశానికే గర్వకారణమని డీబీసీడబ్ల్యూఓ వై.వెంకయ్య అన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ నందు మొల్లమాంబ జయంతి ని రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభ జిల్లా బీసీ సంక్షేమాధికారి వై.వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ తొలి తెలుగు కవయిత్రిగా రామాయణం రాయడం చాలా గొప్ప విషయం అని, తెలుగు వారి అందరికి ఇదొక గర్వకారణం అని, తొలి తెలుగు రామాయణం కావ్యం రచయిత, మొదటి మహిళా కవి కావడం దేశానికే గర్వకారణం అని అన్నారు. ఈ సభకు కేవీస్ నరసయ్య, పి.శ్రీనివాసులు, డాక్టర్ ఎం.శివశంకరయ్య, ఏ.రఘురామయ్య, పి.లక్ష్మయ్య, బెజవాడ ఆదిశేషయ్య, వెంకటేశ్వర్లు, అనికేపల్లి ఎంపీటీసీ రేనంగి సుమతి, మన్నేపల్లి నాగేశ్వరరావు, కందుకూరు, కావలి, నెల్లూరు, ఏబీసీడబ్ల్యూఓలు తేజవతి, సుధాకర్, ప్రసూన, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మస్తానయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వయోజన విద్య డిప్యూటీ డైరక్టర్ మహ్మద్ ఆజాద్ మాట్లాడుతూ అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి, పైనున్న వారు క్రింది వర్గాల వారికి చేయూత నివ్వాలి, గొప్ప వారందరూ నా స్నేహితులు అనేదాని కన్నా స్నేహితులను గొప్పవారుగా చేయాలనే ఆలోచనను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. నాటి కాలమాన పరిస్థితులలోమహిళల కవయిత్రి కావడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా శాఖ వర్కింగ్ చైర్మన్ వైకుంఠం రాధాకృష్ణయ్య మాట్లాడుతూ కవయిత్రి మొల్లమాంబ పుట్టిన గడ్డపై తాను జన్మించడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా తనను ఆహ్వానించిన డీబీసీడబ్ల్యూఓ వెంకటయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ఎం.శివశంకరయ్య మాట్లాడుతూ మొల్లమాంబగా ప్రభుత్వంతో పోరాడి మొల్ల నుండి మొల్లమాంబగా మార్పించినట్లు మొల్లమాంబ జన్మస్థానంపైన పరిశోధించి నెల్లూరుగా నిర్ధారించారన్నారు. చాలా మంది కడపలోని బద్వేల్ దగ్గరి గోపవరంగా చెప్పారని అతి తప్పని పాటూరుకు దగ్గరలోని పెరుగుపాడు ఆమె స్వగ్రామమని ఆయన చెప్పారు. డాక్టర్ ఆవుల నరసింహం మాట్లాడుతూ మొల్లమాంబ తెలుగులో రామాయణం రాయడంతో తెలుగు ప్రజల్లో దేవతగా కీర్తించబడ్డారని పామరులు కూడా అర్థమయ్యేలా సులభ సరళ భాషలో రాయడం ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు.

## యువత రాజకీయాల వైపు ఆసక్తిని పెంపొందించుకోవాలి !



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** యువకులు రాజకీయాల వైపు ఆసక్తిని పెంపొందించుకోవాలని, దేశాభివృద్ధిలో రాజకీయ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్యసభ సభ్యులు, వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి తెలిపారు. బుధవారం కావలి ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, పిబిఆర్ విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో విజయసాయిరెడ్డి ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించారు. రాజకీయాలు మంచివి కాదన్న భావనను విద్యార్థులు తమ మదిలో నుంచి తొలగించాలన్నారు. రాజకీయవేత్తగా, లా మేకర్‌గా దేశాభివృద్ధికి ఎంతో సేవ చేయవచ్చన్నారు. అది ఎంతో తృప్తినిస్తుందన్నారు. కరెంట్ అఫైర్స్, న్యూస్ అప్‌డేట్స్ ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. రాజ్యాంగంలో అలాగే సమాజంలో బలహీనతలు వున్నాయని గుర్తిస్తే వాటిని సవరించేందుకు ప్రయత్నించాలని కోరారు. మీరందరూ ప్రస్తుతం ఓటర్లుగా వున్నారని దేశ భవిత మీ చేతుల్లోనే వుందన్నారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో ఇంజనీర్స్ పాత్ర అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం ద్వారా ఎంచుకున్న రంగంలో మరింతగా రాణించవచ్చన్నారు. దేశాభివృద్ధికి ఇంజనీర్లు ప్రదర్శిస్తున్న సామర్థ్యం ఎనలేనిదన్నారు. విద్యార్థులతో ముఖాముఖి తనకు ఎంతగానో ఆనందంగా వుందన్నారు. తాను ఇంజనీరింగ్ చదవలేదన్నారు. అకౌంటింగ్ చదివానన్నారు. అయితే దేశాభివృద్ధిలో ఇంజనీర్స్ ప్రాముఖ్యతను గుర్తించగలిగామన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు అక్కడ కొంతకాలం ఉద్యోగం చేసి స్వదేశానికి తిరిగి రావాలన్నారు. దేశాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. తాను చదువుకునే రోజులలో ఎక్కువ మంది కామర్స్, సైన్స్ కోర్సులు చదివేవారన్నారు.ఇంజనీరింగ్ చదివేందుకు అంతగా అవకాశాలు వుండేవి కావన్నారు. ఇంజనీరింగ్ అనేక అవకాశాలకు ప్లాట్‌ఫామ్‌లాంటిదన్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసిన అనంతరం సివిల్స్ వైపు వెళ్లవచ్చునన్నారు.యుపిఎస్‌ఇకి ఎంపికైన వారిలో ఎక్కువ మంది ఇంజనీరింగ్ విద్యార్థులేనన్నారు. అలాగే సైంటిస్ట్, స్పేస్ సైంటిస్ట్స్, ఆర్మీ వివిధ రంగాలలో కూడా చేరవచ్చన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అనేక అవకాశాలు లాభిస్తాయన్నారు. విదేశాలలో ఎదురయ్యే భాషాపరమైన సమస్యలను ఎదుర్కొనేందుకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలన్నారు. నేటి సమాజంలో చాలా మంది విద్యార్థులు రాజకీయాల వైపు ఆసక్తి చూపడం లేదన్నారు. దేశాభివృద్ధికి రాజకీయ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఏట జాబ్ మేళాలు నిర్వహిస్తాం...నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి ఏట జాబ్‌మేళాలు నిర్వహిస్తామని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలన్నారు. పట్టుదలతో కృషి చేస్తే లక్ష్యాలు సాధించవచ్చునన్నారు. కమ్యూనికేటివ్ స్కిల్స్‌లో ఉజ్వల భవిష్యత్ వుంటుందన్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తిరుపతి, విశాఖపట్నం, కడప, గుంటూరులలో జాబ్‌మేళాలు నిర్వహించామన్నారు. వేల సంఖ్యలో యువత ఉద్యోగాలు పొందిందన్నారు. విద్యార్థులు తమ ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలు ఏర్పరచుకోవాలన్నారు. అందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. చదువుకునే సమయంలో ప్రతి ఒక్కరు ఒక జీవిత లక్ష్యం ఏర్పరచుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా తమ విద్యాభ్యాసం సాగాలన్నారు. 10వ తరగతి వరకు ఒకేలా చదువుకునే విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపిసి, బైపిసి, కామర్స్ కోర్సులు ఎంచుకుంటారన్నారు. అనంతరం ఇంజనీరింగ్, మెడిసిన్, అకౌంటింగ్ కోర్సులు చదువుతారన్నారు. విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో తల్లిదండ్రులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన పథకాల రూపంతో ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. విద్య పూర్తి చేసుకుని మీ కాళ్ళ మీద మీరు నిలబడాలన్నారు. కేవలం ఉద్యోగం మాత్రమే పరిష్కారం కాదన్నారు. వ్యాపార, రాజకీయ అనేక ఇతర రంగాలలో ఉన్నతంగా ఎదగవచ్చునన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేంద్ర సర్వీసులలో స్థిరపడవచ్చునన్నారు. గత పార్లమెంట్ సమావేశాలలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. 2029 ఎన్నికలలో ఇటు పార్లమెంటులో, అటు శాసనసభలో ఎంపికైన ప్రతి ముగ్గురిలో ఒక మహిళ వుంటారన్నారు. ఇటువంటి అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి ఉన్నత స్థానాలలో స్థిరపడాలని విజయసాయిరెడ్డి ఆకాంక్షిస్తున్నారన్నారు. ఈ ముఖాముఖి కార్యక్రమాలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేతకాని వారే..ప్రచారం ఎక్కువ చేస్తారు



**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** పనితనం చేతకాని వారే ప్రచారాన్ని పీక్స్‌లో చేస్తారని, మొన్న మేదరమెట్లతో జరిగిన జగన్ సిద్ధం సభలో తేటతెల్లం అయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర విమర్శించాడు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాఘవేంద్ర విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కుయుక్తులు చేసిన అధికారం టీడీపీదేనన్నాడు. అది అర్థం చేసుకున్న జగన్ పిచ్చిపట్టినట్లు వ్యవహరిస్తున్నాడన్నాడు. తాను తిరిగి సీఎం కాకపోతే ప్రజలు బతకడం కష్టమనేలా ప్రవర్తిస్తున్నాడని ఆయన అన్నాడు. ప్రజల ధన, మాన, ప్రాణాలను హరించే జగన్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నాడు. 5ఏళ్ళలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ఆరోపించాడు. సంక్షేమం అంటే ఎన్టీఆర్ అని, టీడీపీయేనన్నాడు. ఆ తరువాత దానికి చంద్రబాబు సాధికారతను జోడించాడన్నాడు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు 130 సంక్షేమ పథకాలను రద్దు చేశాడని ఆయన వెల్లడించాడు. జగన్ 750హామీలను ఇచ్చి అందులో ఎన్ని అమలు చేశాడో చెప్పాలని డిమాండ్ చేశాడు. రాష్ట్రంలో ఏ రంగం కూడా అభివృద్ధి చెందిన దాఖలాలే లేవన్నాడు. జగన్ అందరి మోసం చేసిన ఘనుడన్నాడు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని చూసి కుమిలిపోతున్న జగన్ పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నాడు. త్వరలోనే మోసకారి సీఎంని రాష్ట్రం నుంచి పారద్రోలేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నాడని రాఘవేంద్ర అన్నాడు.

## కుళాయి పన్ను బకాయిదారుల కనెక్షన్లు తొలగించిండి

**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 13, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో మంచినీటి కుళాయి,డ్రైనేజీ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అమెనిటీస్ కార్యదర్శులకు ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్ ఆదేశించారు.బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుళాయి పన్నులు చెల్లించిన మొండి బకాయిదారులను గుర్తించి వారి మంచినీటి సరఫరా కనెక్షన్లు వెంటనే తొలగించాలని ఆదేశించారు.అలాగే నగర వ్యాప్తంగా నిరంతరం మంచి నీటి సరఫరా నిమిత్తం పన్నులను బాధ్యతగా చెల్లించి ప్రజలంతా సహకరించేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు,సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుమ్మలదిబ్బలో ఢిల్లీ కేంద్ర బృందం సభ్యులు



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో ఇటీవల బర్డ్ ఫ్లూ సోకడం, భోపాల్‌లోని ప్రయోగశాలలో ఈ వ్యాధి నిర్ధారణ కావడం విధితమే. ఈ మేరకు అప్పట్లో పశు సంవర్థక శాఖ, ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికార సిబ్బంది 10 రెస్క్యూ టీమ్‌లుగా ఏర్పాటై గ్రామంలో ఉన్న కోళ్లను తీసుకుని వెళ్లి గొయ్యి తీసి అందులో ఖననం చేయడం విధితమే. ఈ మేరకు ఈ గ్రామాన్ని బుధవారం ఢిల్లీకి సంబంధించిన పశు సంవర్థక శాఖ జాయింట్ కమిషనర్ డాక్టర్ విజయ్‌కుమార్, భోపాల్‌కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ మనోజ్‌కుమార్‌లు నిశిత పరిశీలన చేపట్టారు. ముందుగా ఈ గ్రామంలో కోళ్లకు వ్యాధి సోకిన వెంకటేశ్వర్లు ఇంటిని సందర్శించి మీరు కోళ్లను ఎక్కడి నుంచి తెచ్చారు.. ఎప్పుడు వైరస్ వచ్చింది.. ప్రయోగశాలకు ఎప్పుడు తీసుకెళ్లారు అనే విషయాలపై ఆయన ప్రశ్నించి ఆరా తీశారు. అదేవిధంగా ఈ గుమ్మలదిబ్బ గ్రామంలో ఈ బర్డ్ ఫ్లూ కారణంగా ఎన్ని కోళ్లు మృతిచెందాయి.. ఎన్ని కోళ్లు పశు సంవర్థక శాఖ ఖననం చేశారు అనే విషయాలను కూడా ఆరా తీశారు. వీటితో పాటు ఈ వైరస్ సోకిన కోళ్లను ఎక్కడి నుంచి తెచ్చారు.. ఎప్పుడు తెచ్చారు. అనే విషయాలను కూడా వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి గుమ్మలదిబ్బ గ్రామంలోనే ఉందా.. లేక చుట్టుపక్కల గ్రామాలకు కూడా వ్యాపించిందా అనే విషయాలను కూడా ఈ వైద్య బృందం నిశిత పరిశీలన చేపట్టారు. అనంతరం వైరస్ సోకిన తర్వాత పశు సంవర్థక శాఖ ఏయే చర్యలు చేపట్టింది. అనే విషయాలను కూడా సంబంధిత పశు సంవర్థక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి సోకిన ఈ ప్రాంతం ఏ విధంగా ఉంది.. ఎక్కడైనా కోళ్లకు ఈ వైరస్ సోకిందా అనే విషయాలను కూడా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చైతన్య, డాక్టర్ అరుణ, పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, పశువైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి, వెటర్నరీ అసిస్టెంట్ సజ్జాద్, గ్రామ పశు సహాయకులు ఉన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి




**నెల్లూరు రూరల్,ప్రభాతవార్త,మార్చి 13,** ఆటలతోనే మానసిక,శారీరిక దృఢత్వం పెంపొందుతుందని అందుకనే సీఎం జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని నెల్లూరు వైయస్సార్సీపి పార్లమెంట్ అధ్యక్షుడు విజయసాయి రెడ్డి అన్నారు.నెల్లూరు టౌన్ హాల్లో క్రికెట్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి వైయస్సార్సీపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా క్రికెట్ క్లబ్బుల్లో ఆడిన 35 మంది క్రీడా జట్లకు క్రికెట్ కిట్లను విజయసాయి రెడ్డి గారు పంపిణీ చేశారు.అనంతరం క్రీడాకారులను అభినందించారు.క్రీడల్లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన క్రీడాకారులు ఉద్దేశించి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి గారు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఉన్నారు.యువత ప్రతి ఒక్కరూ ఆటల పై దృష్టి సాగించాలన్నారు.ఆటలు వలన శారీరిక,మానసిక దృఢత్వం అలువరుతోందని తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆటలకు ప్రాధాన్యత నిస్తూ..ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని,,క్రీడాకారుల ఉత్సాహం నింపారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు,నెల్లూరు రూరల్ అభ్యర్థ ఆదాల ప్రభాకర్ రెడ్డి.నగర మేయర్ పొట్లూరి స్రవంతి,నగర అధ్యక్షుడు సన్నపురెడ్డి నెంచల్ రెడ్డి,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వర్ధినేని లక్ష్మి, కంచర్ల పెంచలమ్మ



**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజనుకి చెందిన వర్ధినేని లక్ష్మి, రత్నం నాయుడులు, బుధవారం నగరంలోని రూరల్ పరిధిలో ఉన్న ఎమ్‌వీఎస్ కళ్యాణమ ండప ంలో, తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఈ వైసీపీ ఒకచేత్తో రూ.10ఇచ్చి, మరోచేత్తో రూ.100లాక్కుంటుందన్నాడు. అన్ని రకాలుగా నష్టపోయిన ఏపీలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నాడు. వైసీపీలో నాయకులందరు మంచి మనస్సు చేసుకుని టీడీపీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ కార్యక్రమంలో నందిమండలం భానుశ్రీ, కార్యదర్శులు జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, ఊరందూరు సురేంద్రబాబు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, కనపర్తి గంగాధర్, భీమినేని మురహరి, గాలాజు శివాచారి, పురుషోత్తం యాదవ్, చెక్క సాయిసునీల్, వడ్లమూడి రమేష్‌చౌదరి, పనబాక భూలక్ష్మి, ఎల్‌పి కృష్ణారెడ్డి, తోట శోభారాణి, మాధవి, నరసింహ, ముదిరాజ్, కార్తీక్, వంశీ, రఘు, విజయమ్మ, పద్మమ్మ, శీనయ్య, బాబు, చంద్ర, రాజేష్, స్వర్ణ, యశ్వంత్, ప్రసాద్, సుజాత, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, అనిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కంచర్ల పెంచలమ్మ వారి మిత్ర బృందం బుధవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. శ్రీధర్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మన్నెం పెంచలనాయుడు, చిన్న మస్తాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సంజనకి స్వాగతం పలికిన విజయన్



**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని విద్యుత్‌భవన్‌కి బుధవారం ట్రైనీ కలెక్టర్ వి సంజనకి పుష్పగుచ్ఛాన్ని అందచేసి, విద్యుత్ జిల్లా సూపరింటెండెంట్ వి విజయన్ సాదరంగా స్వాగతం పలికాడు. సంజన తన ట్రైనింగ్‌లో భాగంగా విద్యుత్‌భవన్‌కి రావడం జరిగిందని, విద్యుత్‌శాఖలో ప్రజలకు అందిస్తున్న సేవలు, ఎటువంటి విధి విధానాలు అవలంభిస్తున్నారో అని ఆమె అడిగి తెలుసుకున్నారు. విద్యుత్‌భవన్‌లో ఉన్న అన్ని విభాగాలని సంజన సందర్శించారు. స్కాడ, మీటర్ టెస్టింగ్ ల్యాబ్‌ను సందర్శించి ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకున్నారు. ఎలాంటి సేవలు వినియోగదారుడికి అందిస్తున్నారని, ప్రతి ఒక్క విషయాన్ని తెలుసుకున్నారు. తుఫానులు సంభవించినప్పుడు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంలో విద్యుత్‌శాఖ ఎలా పనిచేస్తుందో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి, శ్రీధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధూమపానంతో దుష్ప్రభావాలు




**నెల్లూరు మార్చి 13, ప్రభాత వార్త-వైద్యం :** పొగాకు ఉత్పత్తులైన చుట్ట, బీడి, సిగరెట లాంటి వాటితో ధూమపానం చేయడం వల్ల పలు అనారోగ్య సమస్యలకు దారితీ స్తుందని నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి అన్నాడు. ప్రపంచ నో స్మోకింగ్ దినోత్సవాన్ని సందర్భంగా, బుధవారం నారాయణ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు, రోగులకు ధూమపానం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. విలేఖరుల సమావేశంలో ఆ ఆసుపత్రి శ్వాస కోశ వ్యాధుల డాక్టర్ ప్రసన్నపూర్ణ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నందువల్ల ప్రతి ఏడాది వివిధ వ్యాధులకు గురై దాదాపు 10లక్షల మంది మృతి చెందుతున్నారన్నారు. నేటి యువత పొగాకు ఉత్పత్తులను వినియోగించడం ఎక్కువగా ఉందన్నారు. ఇందువల్ల టీబీ, ఊపిరితిత్తుల జబ్బులతోపాటు క్యాన్సర్ బారినపడే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. నారాయణ ఆసుపత్రి మానసిక వైద్యుల విభాగాధిపతి డాక్టర్ ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను, పొగతాగడాన్ని మానాలకునేవారికి తమ ఆసుపత్రిలో ఉచితంగా డీ అడిక్షన్ సేవలు అందిస్తున్నామన్నారు. డీ అడిక్షన్ సెంటర్‌లో పొగాకు అలవాటు పడిన వారిని మాన్పించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఏవో సందేష్‌రైకర్, ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10వేల అమ్మకాల మైలురాయిని దాటిన టీవీఎస్ ఐక్యూబ్

**నెల్లూరు,మార్చి13 ప్రభాతవార్త-విద్య :** రెండు, మూడు చక్రాల వాహనాల రంగంలో వినియోగదారులనుండి విశేష ఆదరణ పొందుతున్నతమ సంస్థ మరో నూతన రికార్డును సొంతం చేసుకోవటం జరిగిందని తమ సంస్థ నుండి నూతనంగా విడుదలైన టీవీఎస్ ఐక్యూబ్ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 10వేల యూనిట్ల అమ్మకాల మైలురాయిని అధిగమించటం సంతోషంగా ఉందని గ్లోబల్ ఆటోమేకర్ టీవీఎస్ మెటార్ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశవ్యాప్తంగా 2.5లక్షల యూనిట్‌ల విక్రయాన్ని సాధించగలిగామన్నారు. విద్యుత్ వాహన విప్లవానికి ఊతం కలిగించే విధంగా తమ సంస్థ ఫేఫ్-2 సబ్సీడీతోపాటూ 10199 ప్రయోజనాలకు కూడా వినియోగదారులకు నేరుగా అందించటం జరుగుతుందన్నారు. తమ నూతన ఐక్యూబ్ వాహనంలో 3.4కిల్లోవాట్ బ్యాటరీ 100కిలోమీటర్ల సామర్యం కలిగిఉందన్నారు. అలాగే వాయిస్ అసిస్టెంట్ , మ్యాజిక్ ప్లేయర్, చార్జింగ్ ప్లగ్ స్మార్ట్ ఆన్ అండ్‌ఆఫ్ తదితర అత్యాధునిక ఫీచర్స్ కలిగి ఉందన్నారు. ఎప్పటిలాగానే తమను ప్రజలు ఆదరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## అపరాధ రుసుము మాఫీ ని సద్వినియోగం చేసుకోండి

**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 13,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను.ఖాళీ స్థలం విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు 2023-24 రెండవ అర్ధ సంవత్సరం వరకు పన్నుల పై విధించిన అపరాద రుసుము(వడ్డి)ను ఏక మొత్తంలో చెల్లింపుతో వడ్డీ మాఫీ చేస్తున్నట్లు డిప్యూటి కమీషనర్ వికాస్ మర్మత్ సూచనల మేరకు రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు,సచివాలయం అడ్మిషన్ కార్యదర్శులు,అమెనిటీస్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సారానికి తేది.31-03-2924 లోపు ఏకమొత్తంలో చెల్లించినట్లయితేనే ఈ వడ్డి మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు.ఆస్తి పన్ను చెల్లింపుదారులు,ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ మినహాయింపు లబ్ది పొందాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.పై తెలిపిన పన్నులను నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్నులు కౌంటర్ తో పాటు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్లలో చెల్లించవచ్చునని, అదేవిధంగా పన్నులను ఆన్‌లైన్ ద్వారా (హెచ్‌టిటిపియస్:/ /సిడిమే.ఏపి.జివోవి. ఇన్/)నెట్-బ్యాంకింగ్ ద్వారా కానీ,డెబిట్/క్రెడిట్ కార్డు ల ద్వారా కాని యూపిఐ ద్వారా కాని చెల్లించవచ్చుని తెలిపారు.మార్చి నెల ముగిసేందుకు ఉన్న మరో 18 రోజుల కాలవ్యవధిని రెవెన్యూ శాఖ అధికారులు,సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పన్ను చెల్లింపుదారులను నేరుగా కలిసి బకాయిల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.